***RELEASED FROM***

***CPI(M) State Office***

H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : 02 ఫిబ్రవరి, 2021.**

## రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయండి

కేంద్ర బడ్జెట్‌ను బిజెపి మరోసారి ఆంధ్రప్రదేశ్‌కు మొండిచేయి చూపెట్టింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను, వివిధ తరగతి ప్రజలను పూర్తిగా నిరాశపర్చింది. విశాఖ రైల్వే జోన్, రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధి, పనికి ఆహార పథకం 150 రోజులు లాంటి వాటి ప్రస్తావనే లేదు. ఈ బడ్జెట్ ఎన్నికలు జరిగే తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల కోసం రూపొందించిన బడ్జెట్‌గా ఉంది. కడప ఉక్కు, పోలవరం ప్రాజెక్టు ప్రస్తావనలు లేవు. పెట్రోలు, డీజిల్ ధరల పెంపుతో అసలే ఉపాధి కోల్పోయిన వారు మరిన్ని భారాలకు గురవుతారు. నిర్మాణంలో ఉన్న అన్ని ప్రాజెక్టులు నత్తనడకకు కారణమవుతుంది. రాష్ట్రాభివృద్ధికి తగిన కేటాయింపులు లేకపోగా ప్రత్యేక హోదా, విభజన చట్టంలో హామీల ప్రస్తావనే లేదు. కొత్త ప్రాజెక్టులు లేకపోగా పెండింగులో ఉన్న రైల్వే ప్రాజెక్టులకు కేటాయింపులు లేవు.

గత సంవత్సరం బడ్జెట్‌లో కేంద్రం కార్పొరేట్ ట్యాక్స్ 6.81లక్షల కోట్లు జమ అవుతుందని ప్రకటించినా, 4.46 లక్షల కోట్లు మాత్రమే వసూలు చేసింది. అంటే 2.5 లక్షల కోట్లు కార్పొరేట్లకు రాయితీలు ఇచ్చారు. అదే సమయంలో ప్రజల నుండి వసూలు చేసే ఎక్సైజ్ డ్యూటీ పన్ను మాత్రం 2.67 లక్షల కోట్లు వస్తుందని చూపించి దాన్ని 3.61 లక్షల కోట్లు వసూలు చేసింది. అంటే కార్పొరేట్లు నుండి పన్నుల రాబడి తగ్గింది, ప్రజల నుండి భారాలు మోపి రాబడి పెంచింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఎక్సైజ్ డ్యూటీ 3.35 లక్షల కోట్లు జమ అవుతున్నట్లు ప్రకటించి అగ్రి సెస్, పెట్రోలు, డీజిల్ మీద 2.5రూ॥లు, 4 రూ॥లు భారాలు మోపింది. అంటే రానున్న రోజుల్లో ప్రజల మీద భారాలు భారీ స్థాయిలో మోపడానికి సిద్ధమైందన్నమాట. అందుకనే ఈ బడ్జెట్ కార్పొరేట్ల బడ్జెట్.

కరోనా వలన అతలాకుతలమైన ప్రజలను ఆదుకునేందుకు మన బడ్జెట్‌లో నగదు బదిలీ ప్రస్తావనే లేదు. స్వయం సమృద్ధి పేరుతో దేశ సంపదను, ప్రభుత్వ రంగాన్ని తెగనమ్మే ప్రైవేటీకరణ ప్రతిపాదనలు చేశారు. రక్షణ, ఇంధన, ఎయిర్ ఫోర్స్, రైల్వే వగైరా రంగాలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్నది. ఎల్ఐసిలో కూడా 74% ఎఫ్.డి.ఐ.కి అనుమతిస్తుంది. మధ్యతరగతి ఉద్యోగస్తులకు ఆదాయపన్నులో ఎటువంటి ఊరట లేదు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిమీద ఒకరు పోటీపడి బిజెపిని బలపర్చినా రాష్ట్ర ప్రయోజనాలకు న్యాయం జరగలేదు. అందువల్ల వైఎస్సార్‌సిపి, తెలుగుదేశం పార్టీలు ప్రజా ప్రయోజనాలకోసం బిజెపి ప్రజా వ్యతిరేక బడ్జెట్‌పై ఆందోళనకు సిద్ధంగావాలని వామపక్షాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. అటు పార్లమెంటులోనూ, బయట జరిగే ప్రజా ఆందోళనలకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాయి.

దేశానికి, రాష్ట్ర ప్రయోజనాలకు హాని కల్గించే బడ్జెట్‌ను నిరసించవలసిందిగా ప్రజలను కోరుతున్నాము.

| | | |
|---|---|---|
| (కె.రామకృష్ణ)<br>సిపిఐ | (పెనుమల్లి మధు)<br>సిపిఐ(యం) | (వై.సాంబశివరావు)<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| (జాస్తి కిషోర్‌బాబు)<br>సిపిఐ(యంఎల్) | (కాటం నాగభూషణం)<br>యంసిపిఐ(యు) | (బి.బంగార్‌రావ్)<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| (చిట్టిపాటి వెంకటేశ్వర్లు)<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | (బి.ఎస్. అమర్‌నాథ్)<br>యస్‌యుసిఐ(సి) | (పి.వి.సుందరరామరాజు)<br>ఫార్వర్డ్‌బ్లాక్ | (జానకి రాములు)<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |